క్లుప్తంగా

మొక్కల సంరక్షణకు చర్యలు


పనులను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకట్‌గోపాల్

నర్సాపూర్: జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశాల మేరకు జాతీయ రహదారి పక్కన ఇరువైపు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటు న్నామని నర్సాపూర్ మున్సిపాలిటీ కమిషనర్ వెంకట్‌గోపాల్ చెప్పారు. అందులో భాగంగా సోమవారం మొక్కలు నాటే పనులు చేపట్టా మన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... మున్సిపాలిటీ పరిధిలో మూడు రోజులుగా మొక్కలు నాటేందుకు గోతులు తీయించామని తెలిపారు. అలాగే మొక్కలు నాటే పనులను కమిషనర్ పరిశీలించి, సిబ్బం దికి పలు సూచనలు చేశారు.

'రైతులను మోసం చేసిన ఘనత ప్రభుత్వానిదే '

టేక్మాల్(మెదక్): రైతులకు రుణమాఫీ చేస్తానని నమ్మించి మోసం చేసిన ఘనత బీఆ ర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మెదక్ జిల్లా చైర్మన్ షేక్ మజహర్ ఆరోపించారు. సోమవారం టేక్మా ల్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ అని, ఉచిత ఎరువులు అని, మద్దతు ధర కల్పిస్తామని తరుగు పేరుతో రైతు లను మోసం చేస్తుందని మండిపడ్డారు. కాం గ్రెస్ ప్రభుత్వం హయంలో రుణమాఫీ, ఉచిత విద్యుత్‌ను ఆనాడే ఇచ్చిందన్నారు. రేవంత్‌రెడ్డి పై కొందరు బీఆర్ఎస్ నాయకులు అనుచితం గా మాట్లాడడం సరికాదన్నారు.

ముగిసిన ఆత్మగౌరవ యాత్ర


మాట్లాడుతున్న నర్సారెడ్డి

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చేపట్టిన ఆత్మగౌరవ యాత్ర సోమవారం సాయంత్రం ముగిసింది. ఈ సం దర్భంగా కూచారంలో నర్సారెడ్డి మాట్లాడు తూ.. ప్రజా సంక్షేమం కోరుతూ గ్రామాల్లో పార్టీ ఆధ్వర్యంలో ఆత్మగౌరవ యాత్ర నిర్వ హించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వస్తే అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తామని అన్నారు. మండలాధ్యక్షుడు మల్లా రెడ్డి, నాయకులు నర్సింహస్వామి, గోపాల్, శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ, ప్రభాకర్‌గౌడ్, నర్సింలు, నాగరాజుగౌడ్ పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ సాధనే ధ్యేయం



దీక్షలో అఖిలపక్ష నేతలు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధనే ధ్యేయంగా రామాయంపేటలో దీక్షలు కొనసాగుతున్నాయి. అఖిలపక్షం ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షలు సోమవారం నాటికి 113 రోజుకు చేరుకున్నాయి. డివిజన్ మం జూరయ్యే వరకు తాము దీక్షలు విరమించమని అఖిలపక్షం ప్రతినిధులు అన్నారు. దీక్షలకు యువజన, కుల సంఘాలు, వ్యాపార సం ఘాలు తమ మద్దతు ప్రకటించాయి.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిన్నశంకరంపేట(మెదక్): మెదక్ జిల్లా కేంద్రం లోని 132 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల కార ణంగా చిన్నశంకరంపేట మండలంలోని గవ్వ లపల్లి, టీ.మాందాపూర్ సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతీ ష్‌బాబు తెలిపారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయం గమనించి వినియోగదారులు సహకరించాలని కోరారు.

చిన్నారులకు స్వర్ణామృత ప్రాసన

మెదక్ మున్సిపాలిటీ: యంగ్‌స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లల్లో రోగనిరోధక శక్తి, జ్ఞాపక శక్తి పెంచేందుకు స్వర్ణామృత ప్రాసన ఉచితం గా అందజేయనున్నట్లు ఫౌండర్ రాగి వనజ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 6 నెలల శిశువు 16 సంవత్సరాలలోపు పిల్లలకు అంద జేస్తామన్నారు. మెదక్ పట్టణంలోని శ్రీ కోదం డ రామాయలయం ఆవరణలో ప్రతీ నెల పుష్యమి నక్షత్రం రోజున సాయంత్రం 4 నుం చి 8 గంటల వరకు అందజేస్తామని అంద జేస్తామన్నారు. పూర్తి వివరాలకు 93943 72798, 96766 44679 నంబర్లలో సంప్రదిం చాలన్నారు.

ముక్కిన బియ్యం.. పురుగుల అన్నం

- అధికారులకు తెలిసినా.. చర్యలు లేవు
- ఇదీ.. అల్లాదుర్గం ప్రభుత్వ పాఠశా లలో మధ్యాహ్న భోజనం తీరిది


పెద్దశంకరంపేట గోదాం వద్ద వదిలేసిన పది క్వింటాళ్ల ముక్కిన బియ్యం (ఫైల్)

అల్లాదుర్గం(మెదక్): ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు చదువుతారు, పేద సంక్షేమమే లక్ష్యం గా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు ప్రజాప్రతిని ధులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరోలా ఉన్నాయి. ముక్కిన బియ్యం, పురుగుల అన్నమే పేద విద్యార్థులకు దిక్కవుతోంది. పాఠశా లలకు పౌరసరఫరాల శాఖ గోదాం నుంచి ముక్కిన, పురుగు పట్టిన బియ్యం సరఫరా అవుతు న్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి.

- అల్లాదుర్గం జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 220 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.
- ఈ పాఠశాలలో చెవెళ్ల, వెంకట్‌రావ్‌పేట, కాయి దంపల్లి, అప్పాజీపల్లి, రెడ్డిపల్లి గ్రామాలను చెం దిన వారు ఉన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పెడుతుండటంతో విద్యార్థులు ఇంటి నుంచి టిఫిన్ బాక్సులు తెచ్చుకోవడం లేదు.
- అల్లాదుర్గం మండలంలోని ప్రభుత్వ పాఠశా లలకు పెద్దశంకరంపేట పౌరసరఫరా శాఖ గోదాం ఉంచి బియ్యం సరఫరా అవుతుంది. గోదాంలో కింద పడిన బియ్యం తిరిగి బస్తాల్లో నింపుతున్నారని అవే బియ్యం పాఠశాలలకు పంపుతున్నారు.
- అల్లాదుర్గం బాలికల జెడ్పీ పాఠశాలకు ముక్కిన, పురుగులున్న బియ్యం సరఫరా చేశారు.
- మధ్యాహ్న భోజనానికి అవే బియ్యం వండటం తో భోజనంలో పురుగులు వచ్చాయి. అన్నం ముక్కిన వాసన ఉందని విద్యార్థులు చెప్పారు. అన్నంలో పురుగులు, వాసన రావడంతో టిఫిన్ బాక్సులు తెచ్చుకోని పక్క గ్రామాల విద్యార్థులు ఆకలితో అలమటించాల్సిన పరిస్థితి నెలకొంది.
- పాఠశాలకు నాణ్యత లేని బియ్యం సరఫరా చేశారని, మంచి బియ్యం ఇవ్వాలని గోదాం ఇన్ చార్జిని అడిగితే వచ్చిన బియ్యం ఇచ్చామని, మళ్లీ తిరిగి తెచ్చిన అలాంటి బియ్యమే ఉన్నాయని చెబుతున్నారని పాఠశాల హెచ్ఎం చెప్పారు.

రేషన్ షాపులకు అధ్వాన బియ్యమే..

అల్లాదుర్గం మండలంలోని రేషన్ షాపులకు సహితం అధ్వానమైన, ముక్కిన బియ్యం సరఫరా చేస్తున్నారు. గత నెలలో చిల్వెర రేషన్ షాపుకు ముక్కిన బియ్యం సరఫరా చేయడంతో డీలర్ తిరిగి గోదాంకు తీసుకెళ్లి ఇచ్చారు. గోదాం ఇన్‌చార్జ్ తీసు కోక పోవడంతో అక్కడ 10 క్వింటాల్ బియ్యం పడేసి వచ్చారు. పెద్దశంకరంపేట గోదాం ఇన్‌చార్జ్ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్న అధికారులు మాత్రం చర్యలు తీసుకోక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.


బియ్యంలో పురుగులు, చెత్తను తొలగిస్తున్న వంట కార్మికులు

ఇబ్బందిగా ఉంది



మధ్యాహ్న భో జనంలో తెల్లటి పురు గులు వస్తున్నాయి. దీంతో ఆ పురుగులు చూసి అన్నం తినలేక పోతున్నాం. – వందన, విద్యార్థిని

తినలేకపోతున్నాం



పాఠశాలకు ముక్కిన బియ్యం సరఫరా చేస్తున్నారు. అన్నం వండితే వాసన రావడంతో తినలేక పోతు న్నాం. మంచి బియ్యం సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. – నందిని, విద్యార్థిని

ఖాళీలను తక్షణం భర్తీ చేయాలి


మాట్లాడుతున్న నరేశ్

టేక్మాల్(మెదక్): రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.నరేష్ కోరారు. సోమవారం టేక్మాల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యా సంవ త్సరం ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా.. ఇం తవరకు ప్రభుత్వ విద్యా సంస్థల్లో పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలను ఎందుకు పంపిణీ చేయలేదని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ రాకపోవడంతో చాలా మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే విడుదల అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేశారు. విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొం టున్నటువంటి సమస్యలు వెంటనే పరిష్కరించా లన్నారు. లేనిపక్షంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆం దోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో కార్తీక్, దుర్గేశ్, మనోహర్, విఠల్ తదిత రులు పాల్గొన్నారు.

సన్మానం


ఈటల రాజేందర్‌తో మండల బీజేపీ నాయకులు

పెద్దశంకరంపేట(మెదక్): తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్ సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నారా యణఖేడ్ టౌన్ బీజేపీ అధ్యక్షుడు పత్రి రామ కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణలు కలిసి ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన ఈటల రాజేందర్‌ను సన్మానించారు.

ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేయాలి



మండల ఫొటోగ్రఫీ యూనియన్ సభ్యులు

కౌడిపల్లి(నర్సాపూర్): ఫొటో వీడియో గ్రాఫర్ల సంక్షే మానికి ప్రభుత్వం కృషి చేయాలని ఫొటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గిట్ల నర్సిం లు కోరారు. సోమవారం కౌడిపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఫొటోగ్రా ఫర్ల రేట్ల విషయంలో గొడవలు కాకుండా చూసుకో వాలని, రాష్ట్ర కమిటీ ప్రవేశపెట్టిన కుటుంబ భరోసా పథకాన్ని సక్రమంగా అమలయ్యేలా చూడాలన్నారు. మండల ఫొటోగ్రఫీ యూనియన్ అధ్యక్షుడిగా ఎస్‌డీ నయీమ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఆదిత్య, కోశాధికారి సంతోష్, కార్యదర్శి భూపాల్, ప్రధాన కార్యదర్శి విజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలి

- లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రవీందర్‌గౌడ్


చేగుంట(తూప్రాన్): డయాబెటిక్ పరీక్ష కేంద్రం ప్రారంభిస్తున్న సుజాత

రామాయంపేట(మెదక్): లయన్స్ క్లబ్ ఇంటర్నే షనల్ డయాబెటి క్యాంప్ జిల్లా కార్యదర్శి సుజాత ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిధిలో ఆరు డయాబెటీస్ చెకప్ క్యాంపులు ప్రారంభించామని క్లబ్ జోన్ చైర్మన్ రవీందర్‌గౌడ్ అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామాయంపేట, తూప్రాన్, చేగుంట లయన్స్ క్లబ్బులతో పాటు రామాయంపేట స్నేహబంధు క్లబ్‌ల పరిధిలో ఈ శిబిరాలు నిర్వహించమన్నారు. స్థానిక బాలాజీ, లలితాదేవి ఆస్పత్రుల్లో ప్రతీ రోజూ ఉచితంగా డయాబెటీస్ టెస్టులు నిర్వహిస్తామని వెల్లడిం చారు. అనంతరం వేంకటేశ్వర కాలనీలో మొక్కలు నాటారు. క్లబ్ ప్రతినిధులతో కలిసి సుజాత సాం దీపని వేద పాఠశాల ఆవరణలో ఉన్న గోశాలలో ఆవులకు అహారాన్ని అందజేశారు. కార్యక్రమంలో రామాయంపేట, స్నేహబంధు క్లబ్బుల అధ్యక్షులు రమేశ్, దేమె యాదగిరి, కైలాసం, కోశాధికారి గం గారాం, డీసీలు దామోదర్, శ్రీనివాసరావు, దీప్‌చం ద్, మాజీ అధ్యక్షులు దీప్‌చంద్, సాగర్, రామరాజు, తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటి, నీరు పోస్తున్న లయన్స్ ప్రతినిధులు

చేగుంట(తూప్రాన్): లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేగుంటలో ఉచిత డయాబెటిక్ రక్త పరీక్ష కేంద్రా లను సోమవారం లయన్స్ జీబీ సుజాత ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ.. ప్రతీ వారం చేగుంటలో 3 కేంద్రాల్లో ఉచితంగా షుగర్ పరీక్షలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమం లో లయన్ అధ్యక్షుడు అనీల్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, గణేశ్, రాము, నర్సింలు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలో గడ్డమీది పోచయ్య కుటుంబీకులకు ఎంపీపీ మాసుల శ్రీనివాస్ సోమవారం సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందించారు. గడ్డమీది స్వరూపకు రూ. 36 వేల సీఎం రిలీఫ్ ఫండ్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి మంజూరీ చేయించగా సంబంధిత చెక్కును అంది స్తున్నట్లు ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, బాలేశ్, కృష్ణ పాల్గొన్నారు.


చెక్కును అందిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్


శివ్వంపేటలో సమ్మె చేస్తున్న కార్మికులకు మద్దతు తెలుపుతున్న నాయకులు

పనికి తగిన వేతనం ఇవ్వాలి

రామాయంపేట(మెదక్): పనికి తగిన వేతనం ఇవ్వాలని పంచాయతీ కార్మికులు చేపట్టిన ఆం దోళన కొనసాగుతుంది. ఇందులో భాగంగా సోమవారం రామాయంపేటలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. పం చాయతీ కార్మికులు వంటావార్పు కార్యక్రమం నిర్వ హించారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరిం చే వరకు ఆందోళన విరమించమని వారు స్పష్టం చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగుతుంది.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలో గ్రామ పం చాయతీ కార్మికుల సమ్మె ఎంపీడీఓ కార్యాలయం ముందు 12వ రోజు సోమవారం కొనసాగింది. తమ న్యాయమైన పలు సమస్యలు పరిష్కరిం చాలని కార్మికులు డిమాండ్ చేశారు. వీరికి బహు జన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నర్సింలు, ప్రధాన కార్యదర్శి శాంతికుమార్, నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్‌గౌడ్ మద్దతు తెలిపారు. కార్మి కుల సమస్యలు తీర్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు. సమ స్యలు పరిష్కారం అయ్యేంత వరకు వారికి మద్ద తుగా ఉంటామన్నారు.

కొల్చారం(నర్సాపూర్): గ్రామంలో స్వచ్ఛత కోసం పనిచేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం పనికి తగ్గ వేతనం ఇవ్వాలని మండల పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షుడు మల్లేశం డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం కార్మి కులు చేపట్టిన దీక్ష 12వ రోజు కొనసాగింది.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో పంచాయతీ కార్మికుల సమ్మెకు జిల్లా యూటీఎఫ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యదర్శి కృష్ణ, మం డల అధ్యక్షుడు శేషగిరి మద్దతు తెలిపారు. ఈ కార్య క్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు ఎల్లం, ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.


రామాయంపేటలో నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు


కౌడిపల్లిలో ..

అనుమతిలేని విక్రయాలు చేయొద్దు


చిన్నశంకరంపేటలో సీజ్ చేసిన గంటమందు బాక్స్‌లతో ఏఓ ప్రవీణ్‌కుమార్

చిన్నశంకరంపేట(మెదక్): ఎలాంటి అనుమతులు లేని వ్యక్తులు విక్రయించే ఎరువుల మందులు కొను గోలు చేయవద్దని చిన్నశంకరంపేట వ్యవసాయ అధికారి లక్ష్మీప్రవీణ్ కోరారు. సోమవారం మండ లంలోని గజగట్లపల్లిలో ఎలాంటి అనుమతి లేకుం డా రైతులకు విక్రయించేందుకు తీసుకొచ్చిన గంట మందు బాక్స్‌లను సీజ్ చేశారు. కేసు నమోదు చేసి జీసీ కోర్టుకు అప్పగించినట్లు తెలిపారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి అనుమ తులులేని వ్యక్తులు విక్రయించే ఎరువుల మందుల విక్రయాలు చేస్తే పంటనష్టం జరిగినప్పుడు పరి హారం పొందడానికి అవకాశం ఉండదన్నారు. నాసి రకం విక్రయించిన చర్యలు తీసుకునేందుకు ఆధారం ఉండదని తెలిపారు. రైతులు అనుమ తులు ఉన్న మందుల దుకాణాల్లో కొనుగోలు చేయ డంతో పాటు తప్పనిసరిగా రసీదు పొందాలని కోరారు.

బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలి

గజ్వేల్‌రూరల్: మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతున్న బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సర్దా ర్‌ఖాన్ పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రసం గించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే వ్యవసాయానికి పెద్దపీట వేశామన్నారు. ఇవాళ రాష్ట్రంలో పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత హామీలను ప్రకటిస్తూ ప్రజలను మభ్య పెడుతోందన్నారు. కార్యక్ర మంలో నాయకులు శ్రీకాంత్, సుదర్శన్, గణేశ్, సమీర్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అమావాస్య పూజలు


చేగుంట(తూప్రాన్): హనుమాన్ ఆలయంలో కలశపూజ చేస్తున్న భక్తులు


శివ్వంపేట(నర్సాపూర్): హోమం నిర్వహిస్తున్న పండితులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపే టలో కొలువైన బగలాముఖీ ఆలయంలో సోమ వారం సోమావతి అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి మహాపూజ, అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ధ్యాన మందిరంలో విశేష పూజలు, హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మ వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ భూదాత పబ్బ రమేశ్‌గుప్తా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్యారెడ్డి, సర్పంచ్ శ్రీనివా స్‌గౌడ్, ఉప సర్పంచ్ పద్మ తదితరులు ఉన్నారు.

దర్శించుకున్న ప్రముఖులు

రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ మారెడ్డి శ్రీని వాస్‌రెడ్డి, ప్రముఖ సంఘ సేవకుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చాగండ్ల నరేంద్రనాథ్, సినీ నటుడు లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులతో బగ లాముఖీ అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రమైన చేగుం టలోని హనుమాన్ దేవాలయంలో సోమావతి అమావాస్య పూజలను సోమవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకటలక్ష్మీరఘుల ఆధ్వర్య వలో కలశపూజ చేసి రావిచెట్టుకు అభిషేకం చేయించారు. భవానీ రామలింగేశ్వర కల్యాణం నిర్వహించి, హోమం పూర్ణాహుతి కార్యక్రమాలు జరిపించారు. మహిళా భక్తులు రావిచెట్టుకు 108 ప్రదక్షిణలు చేసి పూజల్లో పాల్గొన్నారు.


టేక్మాల్(మెదక్): అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్‌లో మహంకాళి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త చిల కమర్రి శ్రీధర్‌రెడ్డి, అన్నదాత ఆలయ నిర్వాహకుడు దొడ్ల కిషన్‌ను ఆలయ కమిటీ బృందం సన్మానిం చారు. ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భం గా భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు.


శివ్వంపేట(నర్సాపూర్): శాకంబరిగా సరస్వతీ మాత

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని చాకరి మెట్లలోని సరస్వతీ ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢమాసం చివరి సోమవారం సందర్భంగా ఆలయ అర్చకులు వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని అలంక రించారు. శాకాంబరిగా భక్తులు దర్శనం కల్పించి నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు దేవదత్తశర్మ తెలి పారు. ఈ కార్యక్రమంలో ప్రభుశర్మ తదితరులు ఉన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ

టేక్మాల్(మెదక్): మండల పరిధిలోని దనూర గ్రామానికి చెందిన రాజాయూత్ అధ్యక్షుడు ఎల్లంపల్లి రాజు కుమారుడు సన్ని తన జన్మదినం సందర్భంగా సోమవారం టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలోని రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతన్ని పలువురు అభినందించారు. ఇందులో నాయకులు బేగరి మొగులయ్య, కూనదొడ్డి బాల్‌రాజ్, ఎల్లంపల్లి మధు, పండు, పెద్దదుర్గనొల్ల మొగులయ్య తదితరులతో పాటు వైద్య సిబ్బంది ఉన్నారు.


పండ్ల పంపిణీ చేస్తున్న దృశ్యం